




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 6 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9




- పేదలకు ఉత్తమమైన వైద్యసేవలందాలి
- పేదోళ్లు డాక్టర్లవుతున్నారు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు



# అన్ని వైద్య సేవలిక్కడే

సిద్దిపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః ప్రాథమిక చికిత్స నుండి మొదలు ప్రాణాంతకమైన వ్యాధులకు సైతం చికిత్స ఇక్కడే.....ఆరోగ్యం బాగా లేకపోతే గాబరా వద్దు...దూరం పోవాలనే అవసరం లేదు....హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియాలను మించిన సేవలు .....డబ్బుల్లేవనే బెంగ అసలే లేదంటూ రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోయి ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే సిద్దిపేట ఇంత అభివృద్ధి జరిగేదా... మెడికల్ కళాశాల వచ్చేదా అన్నారు. ఒకనాడు సిద్దిపేటలో కనీస చికిత్సలు కూడా చేయడం లేదని, రాత్రి 9 అయితే చాలు ఆసుపత్రిలో వైద్యులు ఉండడం లేదనే ఫిర్యాదులు వచ్చేవని కానీ ఇప్పుడు సకల సౌకర్యాలతో వేయ పడకల ఆసుపత్రి అందుబాటులో ఉందని, 280 మంది వైద్యులు, 150 మంది ఇంటర్న్‌షిప్ వైద్యులు 24 గంటలకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి సంవత్సరం 175 మంది వైద్యులు

మిగతా 2లో..

## సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

9 లో





## మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్

- దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవం
- కార్యకర్తలకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి భరోసా

2 లో

## ముదిరాజ్‌లకు అండగా

- రాష్ట్రానికే దిక్సూచిగా కన్వెన్షన్ హాల్
- సొసైటీల ఏర్పాటు, సభ్యత్వాల కల్పన
- సిద్దిపేట గౌరవం పెంచా
- రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

2 లో



# ముదిరాజ్‌లకు అండగా

సిద్దిపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః ముదిరాజ్‌ల సంక్షేమానికి, ముదిరాజ్‌ల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నియోజకవర్గంలో తాను సహాయం చేయకుండా ఏ గ్రామంలోనైనా గుడి నిర్మాణం జరిగిందా, ఒక్క పండగకైనా రాకుండా ఉన్నానా... ప్రతి సందర్భంలో మీ వెంట ఉన్నా.... మీ వెంట ఉండే వారెవరో ఒక్కసారి ఆలోచించండి అన్నారు. గురువారంనాడు రూ.7.50 కోట్లతో సకల సౌకర్యాలతో నిర్మించిన ముదిరాజ్ కన్వెన్షన్ హాల్‌ను మంత్రి హరీ ష్‌రావు ప్రారరంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ముదిరాజ్‌ల మధ్య సఖ్యతను దెబ్బతీసి రాజకీయం చేసేందుకు యత్నిస్తున్న వారి మాటలు నమ్మవద్దు. అనుక్షణం మీకు అండగా మేమున్నామని, రాబోయే రోజుల్లోనూ ఉంటామన్నారు. ఒకనాడు సొసైటీలు ఏర్పాటు కావాలన్నా, సభ్యత్వాలు ఇవ్వాలన్నా గత ప్రభుత్వాలు ఎంతో ఇబ్బంది పెట్టేవని, కానీ నేడు 2 వేల కొత్త సొసైటీలు ఏర్పాటు చేసి 2 లక్షల మందికి సభ్యత్వాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 98 కొత్త సొసైటీలు ఏర్పాటు అయ్యాయని, మాచాపూర్‌లో ములుగు మండలం కొట్యాలలో చేపల హక్కులను ముదిరాజ్‌లకే ఉంటాయని, కొంతమందితో ఇబ్బందులు ఎదురైనా ముదిరాజ్‌లకే అండగా నిలిచామన్నారు. కేబినెట్‌లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించింది కేసీఆరే అని, గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవిని ముదిరాజ్‌లకు అవకాశం కల్పించామన్నారు. ఎవరెన్ని చేసినా తాను మీవెంటే ఉంటానని, మీరంతా కూడా ఎవరి మాటలు నమ్మి ఇబ్బందులు పడవద్దని, అందరం కలిసి ముందుకు సాగుదామని, తానేనాడు సిద్దిపేట గౌరవం కించిత్ కూడా తగ్గించే



పని చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ పిట్టల రవిందర్, శాసన మండలి సభ్యులు బండ ప్రకాష్, జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు తుపాకుల బాల్‌రంగం, శ్రీను, మిద్దె రవి, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య, జంగిటి కనకరాజు, బర్ల మల్లికార్జున్, బందారం రాజు, బైరి సతీష్, నిర్మల, తార తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వైద్య సేవలిక్కడే

సిద్దిపేటలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుండి బయటకు వస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు, రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు మొదటి ప్రయారిటీగా సిద్దిపేటను ఎంచుకుంటున్నారంటే ఇక్కడి వాతావరణం, ప్రజలు ఎలాంటి వారో అర్థమవుతుందన్నారు. గురువారంనాడు ఎన్సాన్‌పల్లి శివారులో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సమీపంలో 900 పడకల ఆసుపత్రిని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఇక ఏ రోగమైనా గాంధీకి బంద్... ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఐదంతుస్తుల బిల్డింగ్‌లో చివరి అంతస్తులో 15 ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేశామని, ఇందులో ఎనిమిది మాడ్యులార్ థియేటర్స్ ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్సకోసం ప్రత్యేక బ్లాక్‌ను నిర్మిస్తున్నామని, నిర్మాణం పూర్తయితే కీమోథెరపీ, రేడియోథెరపీ సేవలు కూడా ఇక్కడే అందుతాయన్నారు. నాలుగవ అంతస్తులో వంద ఐసియు బెడ్‌లు, మూడవ అంతస్తులో జనరల్ వార్డు, 30 ఎమర్జెన్సీ బెడ్‌లు, ఇందులో 6 ఐసియు బెడ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అత్యవసరం కోసం 50 పడకల సూపర్ స్పెషాలిటీ బెడ్స్‌ను వెంటిలేటర్ సౌకర్యంతో ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 13 విభాగాల్లో పిజి కోర్సు అవకాశం ఉందని, అదనంగా డెర్మటాలజీ, పీడియాట్రిక్, అనస్థీషియా కోర్సులు వచ్చాయన్నారు. కేవలం మెడికల్ కళాశాలతోనే సరిపెట్టకుండా వైద్యానికి అవసరమయ్యే అన్ని విభాగాల చదువులు ఇక్కడే ఉండాలనే ఉద్దేశంతో బిఎస్సీ నర్సింగ్ కాలేజ్, ఎలైడ్ కాలేజ్, బి ఫార్మసీ కాలేజ్, డిప్లొమా వంటి అన్ని చదువులు ఇక్కడే ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ఒకనాడు కనీస వైద్య సేవలకు అల్లాడిన ఈ ప్రాంతం అత్యాధునిక సౌకర్యాలతో 900 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ఆసుపత్రి ప్రిన్సిపల్ విమలా థామస్, టిఎస్ఎంఐడిసి ఎండి. చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ బి.ఆర్. గౌడ్, ఎంపిటిసిలు నాగుల స్రవంతి ప్రశాంత్, అల్లం ఎల్లం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగిరెడ్డి, సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## బాలబ్రహ్మాచారిని సన్మానించిన ఎమ్మెల్సీ



కొండపాక, అక్టోబర్ 05, మనం న్యూస్ః కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బూర్గోజు బాలబ్రహ్మాచారిని ఎమ్మెల్సీ యాదవరెడ్డితోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం సత్కరించారు. బాల బ్రహ్మంకు ఐరావతం జాతీయ పురస్కారం, జ్యోతిర్వాస్తు విద్వాన్ బిరుదు, స్వర్ణ నంది అవార్డు వచ్చినందుకు కొండపాకలో శాలువాతో సత్కరించారు. డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి,గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి రాగల సుగుణ దుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, నాయకులు నర్రా జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే మన లక్ష్యం

### కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ క్రిస్టోఫర్ తిలక్

బెజ్జంకి, అక్టోబర్ 05, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే మనందరి లక్ష్యమని కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామస్థాయి నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్‌లు, ముఖ్యకార్యకర్తలతో మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్





హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టోఫర్‌తిలక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బీజేపి పార్టీలు రెండూ ఒక్కటే అని, డ్రామాలాడుతూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని, ప్రతి గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తీసుకువెళ్లాలని సూచించారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు బాధ్యతలను అప్పగించి కేవలం అరవై రోజులు పార్టీ కోసం కష్టపడితే ఐదేళ్లు మీకోసం ప్రజల కోసం నేను ముందుండి ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్

దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ః ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని దౌల్తాబాద్ మండల పరిధిలో దివంగత నేత సోలిపేట సుజాతతో కలిసి మండల పరిధిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం మండల పరిధిలోని అహ్మద్‌నగర్ మల్లేశంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మల్లేశంపల్లి గ్రామంలో బిసి కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించి తెలంగాణ తల్లి అంబేద్కర్ మహాత్మాగాంధీ నూతన విగ్రహాలను ఆవిష్కరించారు. మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు గ్రామాల్ల బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. అహ్మద్ నగర్ ఎంబిఆర్ ఫంక్షన్ హాల్‌లో డ్రైవింగ్ లైసెన్స్ లెర్నింగ్‌లను హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సబ్బండ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. దుబ్బాకలో ఎగిరేది బిఆర్ఎస్ జెండానే అని ఆయన కొనియాడారు. ముబారస్‌పూర్ గ్రామంలో రజక సంఘానికి భూమిపూజ చేసి హైమద్ నగర్‌లో అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు కేటాయిస్తామన్నారు. మల్లేశంపల్లి గ్రామంలో ముస్లింలకు పీరీల మసీదులకు కొబ్బరికాయ కొట్టి నిధులు సహకరిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా



ఎరుకల సంఘానికి నిధులు ఇవ్వాలని సంఘ సభ్యులు ఎంపి ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ మహిళలు, బీడీలు చుట్టుకోవడానికి మహిళా భవనాలను ఏర్పాటు చేసి వారికి సమకూరుస్తామన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే



అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మెదక్ ఎంపిగా రెండుసార్లు గెలిపించిన మీరు మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించడానికి ప్రజలందరూ శాయశక్తులా పని చేసి నన్ను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధరి సంధ్య, ఏఎంసి ఛైర్మన్ ఇప్ప లక్ష్మి, కో ఆప్షన్ రహీమొద్దీన్, వైస్ ఎంపిపి శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పూజిత, ఎంపిటిసిల ఫోరం దేవేందర్, సర్పంచ్ దార లక్ష్మి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాదవరెడ్డి, ఇప్ప దయాకర్, హనుమాండ్ల రాజిరెడ్డి, జోడు నవీన్‌కుమార్, బొటుక తిరుపతి, మోహన్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# నేటికీ అందని రెండో విడత గొర్రెలు



దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్: గొల్ల కురుమలకు ప్రభుత్వం రెండో విడత కింద గొర్రెల యూనిట్లు పంపిణీ చేయనుంది. ఈ మేరకు 36 మంది

## గొర్రెల మందతో రోడ్డెక్కి ధర్నా నిర్వహించిన గొల్లకురుమలు

ఒక్కొక్కరు రూ. 43 వేల 750 లు సబ్సిడీ కట్టినప్పటికీ ఇంత వరకు గొర్రెల పంపిణీ చేయడం లేదని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో గొర్రెల మందను తీసుకువచ్చి గొల్లకురుమలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి గొర్రెల కోసం డిడిలు కట్టించుకొని ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకు గొల్ల కురుమలకు గొర్రెలు రాకపోవడంతో రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడిందని వారు ఎద్దేవా చేశారు. మండల వ్యాప్తంగా కోట్ల రూపాయలు గొల్లకురుమల దగ్గర కట్టించుకుని వారిని ఇప్పటికీ పట్టించుకోకపోవడంతో రేపు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని వారు నిరసన చేస్తూ నినాదాలతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇప్పటికైనా గొల్ల కురుమలను పట్టించుకొని వారు కట్టిన డిడిలకు తక్షణం పరిష్కరించి గొర్రెలను పంపిణీ చేయాలని, లేనట్లయితే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల గణేష్, కురుమ గణేష్, పర్శరాములు, మహే, రమేష్, టింకు, మహేష్, మధు, ఎల్లయ్య, నవీన్, స్వప్న, అంజమ్మ, సత్తవ్వ, లక్ష్మి, వెంకటవ్వతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా డివిజన్ సాధిస్తాం

## కురుమ సంఘం మండల అధ్యక్షులు శివల్ల రాజయ్య

చేర్యాల, అక్టోబర్ 05, మనం న్యూస్: దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా సాధిస్తామని కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శివల్ల రాజయ్య అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై చేస్తున్న దీక్షలు గురువారం 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో నాలుగు మండలాల కురుమ, గొల్ల కులస్తులు కూర్చుకున్నారు. వారికి జేఏసి ఛైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్, కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డిలు కండువాలు కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు దున్నే వాడికే భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి నిజాం రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర చేర్యాల ప్రాంతానికి దక్కిందన్నారు. తాలూక, నియోజకవర్గ స్థాయిని కోల్పోయి ఎంతో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాడ యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటం సాక్షిగా చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ దీక్షలో నాయకులు కౌన్సిలర్ చెవిటి లింగం, అందె అశోక్, ఆలేటి యాదగిరి, బియ్య రమేష్, చేటుకూరి కమలాకర్, జెల్ల శ్రీనివాస్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, సూర్న శ్రీకాంత్, కొల్పుల యాదగిరి, బండారి సిద్ధయ్య, ఎగుర్ల ఎల్లయ్యతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి



కొమ్ము నర్సింగరావు, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, మల్లిగారి యాదగిరి, కందుకూరి సిద్ధిలింగం, తడక లింగం, ఆకుల రమేష్, బిజ్జ రాములు, సనవాల ప్రసాద్, తాడెం వెంకటస్వామి తదితరులు సంఘీభావం తెలిపారు.

# కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం



చిన్నకోడూరు, అక్టోబర్ 05, మనం న్యూస్: ప్రజలకు కా ర్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ దవాఖానాల్లో నాణ్యమైన వైద్యం అందుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజా శర్మ అన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అ ధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. 60 ఏండ్లలో కానరాని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగిందన్నారు. మండలంలో మహిళా బిల్డింగ్‌లు, కుల సంఘాలు, పాఠశాలల నిర్మాణంతో పాటు ఇతరత్రా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, రాష్ట్రంలో సిద్దిపేట ఐకాన్‌గా నిలిచిందన్నారు. రంగనాయక సాగర్ నిర్మాణంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అయిందని, రంగనాయక సాగర్ టూరిజం స్పాట్‌కు రూ.125 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామ న్నారు. చంద్లాపూర్ గ్రామం టూరిజం స్పాట్‌గా ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నా మన్నారు. మండలంలోని ఐదు గ్రామాలలో మంత్రి హరీష్‌రావు చొరవతో కుట్టుశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామని, న్యాక్ ద్వారా నెల రోజులలో శిక్షణను అందించి మహిళల ఆర్థిక ఎదుగుదలకు మంత్రి తోడ్పడుతున్నారన్నారు. అనంతరం మొన్న జరిగిన కానిస్టేబుల్ పరీక్షలకు హాజరై ఉచిత కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న మండల కేంద్రానికి చెందిన యువతి ఉద్యోగం సాధించగా ప్రజాప్రతినిధులు ఆమెను సన్మానించారు. బతుకమ్మ చీరలు, క్రికెట్ కిట్‌లు, ఇంటికి మూడు చొప్పున బల్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ సదానందం గౌడ్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ పరకాల మల్లేశం గౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బీజేపి మున్సిపల్ కన్వీనర్‌గా సయ్యద్ షాదుల్లా

చేర్యాల, అక్టోబర్ 05, మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ చేర్యాల మున్సిపల్ కన్వీనర్‌గా సయ్యద్ షాదుల్లాను నియమించినట్లు చేర్యాల మున్సిపాలిటీ బీఏపి ప్రవాసి ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి పార్టీ సంస్థాగతంగా పార్టీలో పని చేస్తూ చురుకైన కార్యకర్తగా పార్టీలో పని చేస్తున్నందున ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ షాదుల్లా మాట్లాడుతూ పార్టీ నాకు నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీని సంస్థాగతంగా ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు స్థానిక సమస్యలపై తన వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రె డ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, బీజేపి రాష్ట్ర నాయకులు పోతుగంటి రామదాసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వివిధ పార్టీల నుండి బీజేపిలోకి చేరికలు



దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన కూర్మ సంఘం కొము రయ్య వారు అందరూ కలిసి వివిధ పార్టీల నుండి బీజేపిలో చేరారు. బుధవారం రాత్రి దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. బీజేపి ప్రభుత్వం కేంద్రంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్, దౌల్తాబాద్ కుర్మ సంఘం అధ్యక్షులు గణేష్, తుమ్మల గణేష్, దౌల్తాబాద్ బూత్ అధ్యక్షులు ముత్యంగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు అండగా సీఎం కేసీఆర్

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన నాయకులు



తొగుట, అక్టోబర్ 05, మనం న్యూస్: సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తూ, కుల, మత సామరస్యానికి పెద్దపీట వేస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని మండలంలోని వెంకట్రావుపేట, లింగంపేట గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాత్కుల లీలాదేవి వెంకటేశం, మంగ రేణుక నర్సింలు, కంకణాల నర్సింలు పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేట, లింగంపేట గ్రామాల్లో బతుకమ్మ చీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాతే రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించడం జరిగిందన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ పాలకుడిగా అన్ని వర్గాలను సమభావనతో చూస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆడపడుచులకు బతుకమ్మ పండుగ బహుమానంగా ప్రేమతో తండ్రిలా, సోదరుని సమానంగా పంపిణీ చేస్తున్న చీరలకు వెల కట్టలేమన్నారు. అనంతరం లింగంపేట యువకులకు క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, కార్యదర్శి నర్సింగరావు, సిఏ సుధ, వార్డు సభ్యురాలు భీమరి కవిత, నాయకులు పిట్ల వెంకటయ్య, భీమరి స్వామి, ఎఫ్ఏ కల్లెపు నవీన్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః ఈనెల 8న సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ కోరారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్య సాధన కోసం ఆయా గ్రామాల్లోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు ప్రశాంత్, చంద్రకుమార్, బిక్షపతి, నాంపల్లి, శివయ్య, లింగంతోపాటు తదితరులు ఉన్నారు.

## శేరి కుమార్ కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన శేరి కుమార్ కుటుంబాన్ని సామాజికవేత్త మల్లన్నగారి బిక్షపతి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించడం జరిగిందన్నారు. ఆయన వెంట యాదగిరి, అరుణ్‌కుమార్, శ్రీకాంత్, నర్సింలు, ప్రశాంత్, సురేందర్‌రెడ్డి, అశోక్, నాగరాజుతోపాటు తదితరులు ఉన్నారు.

## రైతులు పంట రుణాలు రెన్యువల్ చేయించుకోవాలి

### వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఏపిజివిబి బ్యాంక్‌లో 5943 మందికి రుణమాఫీ అయినట్లు మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఏపిజివిబి మేనేజర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4873 మంది రైతులు ఇప్పటికి వారు తీసుకున్న పంట రుణాలు రెన్యువల్ చేసుకున్నారని, మిగిలిన వారు త్వరగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ లోహిత్‌తోపాటు తదితరులు ఉన్నారు.



## దేవి శరన్నవరాత్రి కమిటీ ఏకగ్రీవ నియామకం

### అధ్యక్షులుగా పెద్దకుర్మ కర్ణాకర్

మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలోని రామాలయం వద్ద దేవి శరన్నవరాత్రుల కమిటీని బుధవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్దకుర్మ కర్ణాకర్, ఉపాధ్యక్షులు మొగుల్ల రాజు, నరేష్, మహేష్, నవీన్, ప్రధాన కార్యదర్శిగా పృథ్వీరాజ్, కోశాధికారిగా చంద్రకుమార్, ఎలుముల మధు, ప్రచార ప్రముఖ్‌గా ఎలుముల శేఖర్, అన్నదాన ప్రముఖ్‌గా గంజి కొండల్‌రెడ్డి, కుమార స్వామి, పూజా ప్రముఖ్‌గా కమ్మరి స్వామి, భజన ప్రముఖ్‌గా సత్తు బాల్‌రెడ్డి, సాంస్కృతిక ప్రముఖ్‌గా నందిని మాస్టార్, శోభాయాత్ర ప్రముఖ్‌గా రామాచారి, అజయ్, విద్యుత్ ప్రముఖ్‌గా సాయి, మహేష్, సుమన్, కార్యదర్శులుగా సాయికుమార్, వివేకానంద, మల్లేశం, రాజు, పర్వతాలు, దీక్షా ప్రముఖ్‌గా శివకుమార్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కర్ణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామంలోని యువజన సంఘ సభ్యులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## కుమార్ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన శేరి కుమార్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరి కుమార్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతునికుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, అరవింద్, అంజా గౌడ్, ప్రభాకర్‌రావు, రాములు, సంజీవ్, శేఖర్, సురేష్, కనకయ్య, నాగరాజు, శివకృష్ణ, బబ్బుల్‌రెడ్డి, శ్రీనివాస్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎంపి కృషితో యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో లెర్నింగ్ లైసెన్స్‌తోపాటు హెల్మెట్‌లు అందించడం హర్షించదగ్గ విషయమని అల్వాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన 126 మంది యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్ తోపాటు హెల్మెట్‌లు వారు పంపిణీ చేశారు. వాహనదారుడు రోడ్డుపై వెళ్లేటప్పుడు లైసెన్స్‌తోపాటు హెల్మెట్‌ను ధరించాలనే ఉద్దేశంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో దుబ్బాక నియజకవర్గ యువతీ యువకులకు లైసెన్స్‌లు, హెల్మెట్‌లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, కో ఆప్షన్ సభ్యులు హైమద్, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, నాయకులు మల్లయ్య, రాజయ్య, జావిద్, నవీన్, ఉపేందర్, శ్రీనివాస్, నితిన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుటుంబీకులు



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః వ్యక్తిగత పనుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకుండా అదశ్యమైన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మచ్చ కనకయ్య మంగళవారం సాయంత్రం తన పనుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబీకులు బంధువులతో పాటు తెలిసిన వారందరినీ సమాచారం అడిగి తెలుసుకున్నప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో కనకయ్య కుటుంబీకులు గురువారం రోజున మిరుదొడ్డిలో కనకయ్య అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. నరేష్ ఆచూకీ తెలిసిన వారు 97042 83213 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా నేరెండ్ల నరేష్ గౌడ్ నియామకం

మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నేరెండ్ల నరేష్ గౌడ్ (ధరణి గ్యారేజ్), ఉపాధ్యక్షులుగా రాజేందర్, నరేష్, సాయి, పర్శరాములు, ప్రధాన కార్యదర్శులుగా ఆంజనేయులు, సాయి వర్ధన్‌రెడ్డి, వినోద్, కోశాధికారిగా కవిరాజ్, సహాయ కార్యదర్శులుగా స్వామి, ప్రశాంత్, శివాజీ, సదానందరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సతీష్‌రెడ్డి, శేఖర్, మహేష్, సాంస్కృతిక కార్యదర్శులుగా యువతేజ, సాగర్, సందీప్, దీక్షా ప్రముఖ్‌గా మహేష్, తేజ, అంజి, శివ, అన్నదాన ప్రముఖులుగా గంజి కొండల్‌రెడ్డి, నవీన్, భజన ప్రముఖులుగా వినయ్, నరేష్, వినయ్, పూజా ప్రముఖులుగా అజయ్, భాను, అజయ్, శోభాయాత్ర ప్రముఖ్‌గా కార్తీక్, కమ్మరి కుమార స్వామి, రక్షణ ప్రముఖ్‌గా కృష్ణ, పిట్ల నాగరాజు, నవీన్, సలహాదారులుగా హిందూసేవా సమితి కార్యకర్తలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు, యువజన సంఘాల నాయకులకు, హిందూ సేవా సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కొత్త బస్టాండ్‌వద్ద ఏర్పాటు చేసే అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# కేసీఆర్ పాలనలో గ్రామాల్లో కనీస వసతుల కల్పన

## ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక, అక్టోబర్ 05, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఎంపిపి రాగల సుగుణ దుర్గయ్య, అనంతుల ప్రశాంత్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలంగా





తయారయ్యాయన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. బొబ్బాయిపల్లి, బందారం, రాంపల్లి, గిరాయిపల్లి, దమ్మక్కపల్లి, దర్గా, దుద్దెడ తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా గౌడ్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవిందర్, ఎంపిటిసి సభ్యులు ఆంజనేయులు, ఆయాగ్రామాల సర్పంచ్‌లు చిట్టి మాధురి సంజీవరెడ్డి, మహదేవ్, కందూరు ఐలయ్య, సురేందర్‌రావు, శ్రీనివాస్, నాయకులు సురేందర్‌రెడ్డి, రవిందర్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

### మహిళలకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్

### 20వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య



దుబ్బాక టౌన్, అక్టోబర్ 05, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని 20వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య అన్నారు. గురువారం రోజున సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిల ఆదేశాల మేరకు వార్డులో బతుకమ్మ చీరలను వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని, బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు చీరలు, రంజాన్ పండుగకు ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్మస్‌కు చీరలు అందిస్తున్నారన్నారు. కులమత భేదం లేకుండా సబ్బండ వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్‌పి. లత, మమత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి



మిరుదొడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్: లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బియ్యం లోడ్‌తో వెళ్తున్న లారీ టివిఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మిరుదొడ్డికి చెందిన పిట్ల శ్రీనివాస్ (45) లింగుపల్లి రహదారి నుండి మిరుదొడ్డికి వస్తున్న క్రమంలో మిరుదొడ్డి నుండి లింగుపల్లి వైపు వెళ్తున్న లారీ ఢీ కొనడంతో తలకు తీవ్రమైన గాయాలు కావడంతో రక్తస్రావమై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దుబ్బాక ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సిసి డ్రైన్ సోలార్ లైట్ ప్రారంభం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 05, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ పి టి గ్రామపంచాయతీలో జెడ్పి నిధులతో నిర్మించిన సిసి డ్రైన్ సోలార్ లైట్‌ను జెడ్పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. పండుగల సందర్భంగా ప్రత్యేక కానుకలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెర్క కల్పన స్వామి, ఉప సర్పంచ్ తాడు వెంకట్ గౌడ్, వార్డు మెంబర్లు, ఎంపిటిసి, కో ఆప్షన్ మెంబర్, కొండపోచమ్మ మాజీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన అంగన్‌వాడి ఉద్యోగులు

### దుబ్బాక ప్రాజెక్టు ఆఫీస్ ముందు విజయోత్సవ సభ




దుబ్బాక టౌన్, అక్టోబర్ 05, మనం న్యూస్: గత 24 రోజులుగా అనేక నిర్బంధాల మధ్యన అంగన్‌వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఎట్టకేలకు విజయం సాధించింది. అంగన్‌వాడి యూనియన్ జేఏసి నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించినందున గురువారం దుబ్బాకలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులు ఐకమత్యంతో అధికారులు, ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా ఐకమత్యంతో పోరాడి విజయం సాధించినందుకు జిల్లా కమిటీ తరుపున అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 5 శాతం ఐఆర్ వర్తింపజేయడం, పిఆర్‌సి ఫైనల్ చేసేటప్పుడు వేతనాలు పెంచుతామని చెప్పడం జరిగిందన్నారు. 65 సంవత్సరాలలోప రిటైర్‌మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పారని, మినీ అంగన్‌వాడి కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడి కేంద్రాలుగా కేంద్రం ఇప్పటికే అప్‌గ్రేడ్ చేస్తూ గైడ్‌లైన్స్ ఇచ్చిందని, రాష్ట్రం కూడా ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి నెల 14వ తేదీన వేతనాలు ఇవ్వడం, సమ్మెకాలం వేతనాలు కూడా చెల్లిసామనడం, మేనెల సెలవులు, టిఏలు, డిఏలు, ఆగస్టు 18న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలలో మిగిలిన అంశాలు పరిష్కారం చేస్తామని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి జి. పద్మ, సురేఖ, వసంత, భూలక్ష్మి , స్వరూప, అనురాధ, కవిత, పుష్ప, దేవమ్మ, మాధవి, శ్యామల, విజయ, జ్యోతి, స్వప్న, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి

### ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



చేర్యాల, అక్టోబర్ 05, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో కేటీఆరే ముఖ్య మంత్రి అవుతారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యా దగిరి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పిఎం ఆర్ గార్డెన్‌లో నాలు గు మండలాల నుండి విచ్చేసిన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే స్థాయికి నేడు తెలంగాణ ఎదిగిందన్నారు. మూడవసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, మహిళలను గౌరవించుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ ఛైర్మన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఛైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, మంచాల కొండయ్య, కందుకూరు సిద్ధిలింగం, మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బందారంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల అడ్డగింత

**అభివృద్ధిలో నిర్లక్ష్యమంటూ నిలదీత... అభివృద్ధి కార్యక్రమాల్లో తోపులాట**

**-ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు ముందే గ్రామంలో ఫ్లెక్సీల కలకలం**




కొండపాక, అక్టోబర్ 05, మనం న్యూస్ః కొండపాక మండలం బందారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులను పలు పార్టీలకు చెందిన నాయకులతోపాటు గ్రామస్తులు అడ్డుకున్నారు. గురువారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, పలు కుల సంఘాల సంఘాల భవనాల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ యాదవరెడ్డితోపాటు పలువురు నాయకులు చేరుకున్నారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వేరే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వెళ్లకుండా వాహనాలకు అడ్డంగా కూర్చున్నారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వాపోయారు. నాయకులకు, నిరసన వ్యక్తం చేస్తున్న వారికి మధ్య



కాసేపు వాగ్వాదం జరిగి తోపులాట ఏర్పడింది. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, సాగునీటి కాలువ నిర్మాణం చేపట్టలేదని ఆరోపించారు. అలాగే గ్రామం మధ్య నుండి రింగ్ రోడ్డు వెళ్తున్నా ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని వచ్చిన నాయకులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. ప్రభుత్వానికి తెరాస పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో నడుచుకుంటూ వెళ్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిదీస్తే దాడులకు పాల్పడుతున్నారని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట పరశురాములు ఆరోపించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాలన్నీ తెరాస కార్యకర్తలకేనా

సంక్షేమ పథకాలన్నీ తెరాస కార్యకర్తలకేనా.. అంటూ గ్రామంలో వెలసిన ఫ్లెక్సీ కలకలం రేపింది. మేము మా గ్రామస్తులు కేసీఆర్‌కు ఓటు వేయలేదా.. మా గ్రామంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఎందుకు అందడం లేదంటూ నీల సత్యం పేరు మీద ఫ్లెక్సీ వెలిసింది. ప్రారంభోత్సవాలకు రావద్దంటూ గో బ్యాక్ అనే నినాదంతో ఫ్లెకీ కనబడింది.



## ఎస్‌జిఎఫ్ క్రీడల్లో ధర్మాజీపేట విద్యార్థినిల ప్రతిభ

దుబ్బాక, అక్టోబర్ 05, మనం న్యూస్ః జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్ - 17 బాలికల విభాగంలో ధర్మాజీపేట జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి. నరేష్ మాట్లాడుతూ శనివారం సిద్దిపేట మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ధర్మాజీపేట జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిబ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా అక్షయ , నందిని, హర్షిని, స్పందన, అంజలి, ఐశ్వర్య, నందిని, శ్రీజ, విశాలిలను ఎంఈఓ ప్రభుదాస్ అభినందించారు. జిల్లా స్థాయిలో అండర్ 17 విభాగంలో పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావడం పట్ల ఆయన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజేతలకు కౌన్సిలర్ కనకయ్య రూ. 5 వేలు, కో ఆప్షన్ మెంబర్ పెంటమ్మ రూ. 2 వేల చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల స్వామి, దుబ్బాక బాలకృష్ణ, దివిటి కనకయ్య, పాఠశాల సిబ్బంది , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

**పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కుకునూరి శేఖర్**



జగదేవ్‌పూర్, అక్టోబర్ 05, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ పిఆర్‌సి కమిటీ వేయడం సంతోషకరమైన విషయమైనప్పటికీ కేవలం 5 శాతం మాత్రమే మధ్యంతర భృతిని ప్రకటించడం చాలా బాధాకరమని పిఆర్‌టియు జగదేవ్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి కుకునూరి శేఖర్ అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కనీసం 11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులకు రిలీవర్ వస్తేనే నూతన పాఠశాలలో చేరాలనే నిబంధన తొలగించి బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. ఎస్‌జిటి, పిఈటి ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలు నిర్వహించాలని కోరారు.

## మంత్రి హరీష్‌రావు ప్రవర్తన బాధాకరం

**ప్రజా ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి**

**బీజేపి రూరల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి**



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 05, మనం న్యూస్ః సభ్య సమాజం తలదించుకునేలా బాధ్యతలో ఉన్న మంత్రి హరీష్‌రావు ప్రవర్తించిన తీరు బాధాకరమని బీజేపి మండల అధ్యక్షులు మల్లమ్మగారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో జరిగిన సంఘటనలో మంత్రి హరీష్ రావుపై వెంటనే కేసు నమోదు చేయాలని సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సిద్దిపేట ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి దశాబ్దాల కల నిజం చేశారని, రైలు కల సాకారం అవుతున్న వేళ మంత్రి హరీష్‌రావు ప్రవర్తించిన తీరు బాగా లేదన్నారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసి 24 గంటలు గడిచినా పోలీసులు ఇప్పటివరకు ఎవరిపైనా కేసులు నమోదు చేయలేదని, వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపి కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ ఆడెపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**మహిళలకు చీరల పంపిణీ**

**ఏఎంసి ఛైర్మన్ జాంగిర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**



ములుగు, అక్టోబర్ 05, మనం న్యూస్ః రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని సంక్షేమ పథకాలను మహిళల పేరు మీదనే ఇవ్వడం ఇందుకు నిదర్శనమని వంటిమామిడి డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వంటిమామిడి ఏఎంసి ఛైర్మన్ మహమ్మద్ జాంగిర్‌లు అన్నారు. గురువారం ప్రభుత్వం తరుపున అందిస్తున్న బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచ్ బట్టు మాధవితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెరాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లింగా హరిబాబు, వార్డు సభ్యులు గంగలబోయిన నాగేష్, శ్రీను, గ్రామ సెక్రటరీ శోభ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ః బాధిత కుటుంబాలను కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో దుర్గని ఇమాన్యుయెల్ కుమారుడు విద్యాసాగర్ మృతి చెందిన విషయం తెలుసుకొన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మైపాల్‌రెడ్డి తండ్రి మరణించిన విషయం తెఉసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం అడవిపంది దాడిలో గాయపడిన చందా రాములు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరుపున ఆదుకునేందుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఆయన వెంట మండల అద్యక్షులు పడాల రాములు, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, బండారు లాలు, జనగామ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ భద్రయ్య, మల్లారెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.



## మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ట్రస్మా నాయకులు



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 05, మనం న్యూస్ః ప్రైవేటు ఉపాధ్యాయులకు రూ.5 లక్షల బీమాతోపాటు ఫంక్షన్ హాల్‌ను కేటాయించినందుకు సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గురువారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి హరీష్‌రావును కలిసి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో గతవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం గురుపూజోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రైవేటు ఉపాధ్యాయులకు భరోసా ఇవ్వడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా భీమాను కల్పించడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపినందుకు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. కరోనా తర్వాత చాలీ చాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు మంత్రి హరీష్‌రావు భరోసా కల్పించడం పట్ల వారిలో ఉత్సాహం నిండిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, ట్రెజరర్ భగవాన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను జయప్రదం చేద్దాం

### జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్



పాపన్నపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ః ఈనెల 8వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు పాపన్నపేట మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని ముదిరాజ్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం పాపన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ ఆత్మగౌరవ సభ గోడపత్రికను మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్యతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ భకు ప్రతి ముదిరాజ్ బిడ్డ హాజరు కావాలన్నారు. ముదిరాజ్‌లను విస్మరిస్తున్న పార్టీలకు కనువిప్పు కలిగేలా లక్షలాది మందితో సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు అబ్లాపూర్ సిద్ధిరాములు, పుట్టల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గామాత సేవలో రాపోలు



పాపన్నపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ః ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మలు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ బాలా గౌడ్, ఈఓపి మోహన్‌రెడ్డిలు రాపోలును శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మానసిక ఇబ్బందులకు చికిత్స తప్పనిసరి




సిద్దిపేట రూరల్, అక్టోబర్ 05, మనం న్యూస్ః వయసు పై బడుతున్నకొద్దీ మానసిక ఇబ్బందులు తలెత్తుతాయని, దానికి మానసిక ట్రీట్‌మెంట్ చాలా అవసరమని లయన్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్ అన్నారు. మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ నిలయంలో అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డా. ఆదిత్య కశ్యప్, లయన్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పై బడిన వారికి మానసిక ట్రీట్‌మెంట్ చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ గవర్నర్ సోమ వనజ, మాజీ గవర్నర్లు సామ సత్యనారాయణ, మామిడాల సత్యానంద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు ఎంపికైన వారికి సన్మానం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 05, మనం న్యూస్ః పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో మండల కేంద్రానికి చెందిన గడ్డం నవీన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించాడు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో గురువారం వారిని శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్తులో విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించి మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఎక్బాల్, ఉప సర్పంచ్ బింగి మల్లేశం, బుద్ధ నాగరాజు, కొంపెల్లి కరుణాకర్, వార్డు సభ్యులు కొంపెల్లి మహేష్, బుద్ద సత్యం, గణేష్, మండల ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

–మునిగడపలో.. పోలీస్ నియామకాల్లో భాగంగా మునిగడప గ్రామానికి చెందిన యువకులు ఉద్యోగం సంపాదించారు. ఈ మేరకు పిఎసిఎస్ ఛైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కారింగుల కిరణ్ గౌడ్ ఆద్వర్యంలో వారిని సన్మానించారు. గ్రామానికి చెందిన తుప్ప గణేష్, తుప్ప పరమేశ్వర్, గుర్రం భరత్ కుమార్, ఎర్రవల్లి రాఘవరెడ్డి, దర్శనం శ్వేతలు పోలీస్ నియామకాల్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత వారంతాఒకే గ్రామం నుండి ఎంపికవ్వడం ఆదర్శనీయమని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా యువత రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలిచల్మ బాల్‌లక్ష్మి ఐలయ్య, ఉప సర్పంచ్ కుక్కల లావణ్య మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ చల్ల బాలకిషన్, తెరాస అధ్యక్షులు గుర్రం సుభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం శ్రీను, బాబు, తలారి శివలింగం, పబ్బ హరి గౌడ్, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.





## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ః విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని డిఐఈఓ సూర్యప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఈ రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని, విద్యార్థులు సోషల్ మీడియాను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్‌రెడ్డి, లెక్చరర్లు మంగ్లా నాయక్, సంపత్‌కుమార్, సుధాకర్, భాగ్యమ్మ, రాజు, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల దినపత్రిక చదివిన ప్రభుత్వ పాఠశాల రెండవ తరగతి విద్యార్థి

### ఎంఈఓ అంజయ్య



సదాశివపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే రెండవ తరగతి విద్యార్థి ఆంగ్ల దినపత్రిక చదవగలరని ఎంఈఓ అంజయ్య అన్నారు. గురువారం సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థుల తరగతి నైపుణ్యాలను పరిశీలించారు. పాఠశాలలో పని చేస్తున్న ఉజ్వల ఎస్‌జిటి ఉపాధ్యాయురాలు ఆంగ్లభాషను విద్యార్థులకు సులభంగా చదవడం, రాయడం నేర్పిస్తున్నారు. ఆమె కృషితో రెండ వ తరగతి విద్యార్థి ఆంగ్ల న్యూస్‌పేపర్‌ను సులభంగా చదువుతున్నారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయురాలు సదాశివపేట మండలంలో ఉండడం గర్వకారణమన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులకు అదనంగా ఇద్దరు ఉపాధ్యాయులను ఇతర పాఠశాలల నుండి డిప్యుటేషన్‌పై అందించారు. ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను ఈ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు అన్యాయం జరుగుతుంది: నరసింహ గౌడ్

పటాన్‌చెరు, అక్టోబర్ 05, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంలోని కల్లు సొసైటీలో సభ్యత్వం కోసం 30 ఏళ్లుగా అడుగుతున్నా నాన్ లోకల్ కాంట్రాక్టర్ మూసాపేట శ్రీశైలం గౌడ్ బొల్లారంలో ఏళ్ల తరబడి ఉంటున్న గీతా కార్మికులపై పెత్తనం చలాయించడంపై కౌండిన్య గీత అసోసియేషన్ సభ్యులు బొల్లారం అధ్యక్షులు నర్సింహా గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రామచంద్రాపురంలో ఆయన మాట్లాడుతూ కల్లు సొసైటీలో సభ్యత్వం ఇప్పించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా శ్రీశైలం గౌడ్ ఇవ్వనీయకుండా అడ్డుకుంటున్నాడన్నారు. మంత్రి, ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించినా అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటనీ ప్రశ్నించారు. అధికారులు సైతం కాంట్రాక్టర్ చెక్కుచేతల్లో ఉంటూ చేతులెత్తేస్తున్నారని వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమకు న్యాయం చేయాలని కోరారు. చేసేదేమీ లేక కొత్తగా అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నామని, అధికారులు స్పందించి లైసెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రమేష్ గౌడ్, రాంచందర్ గౌడ్, చరణ్ గౌడ్, రాజు గౌడ్, కిరణ్‌గౌడ్, అరవింద్ గౌడ్, నర్సన్ గౌడ్ పాల్గొన్నారు.



# సంపూర్ణ స్వచ్ఛ ఆరోగ్య సిద్దిపేటే మా లక్ష్యం

**-ఋతుప్రేమ యాప్‌ను ప్రారంభించిన మంత్రి**

**-కుట్టు మిషన్‌ల పంపిణీ**

**-కుల సంఘాలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేత**







సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 05, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్య సిద్దిపేటగా మార్చడంలో మీ సహకారం ఎంతైనా అవసరమని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో ఋతుప్రేమ యాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, సిపి శ్వేత, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా మాట్లాడారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఒక అడుగు ముందుకేసి ఋతుప్రేమ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ



గొప్ప కార్యక్రమం దేశానికే ఆదర్శం గా సిద్దిపేటను నిలుపనుందన్నారు. మహిళలు చైతన్యవంతులై ముందు కు రావాలని, ఋతుచక్రం లేకుంటే జీవన చక్రమే లేదన్నారు. రూ. 1.53 కోట్లు వెచ్చించి నియోజకవర్గ పరిధి లోని 53 వేల మంది మహిళలకు మెనుస్ట్రువల్ కప్పులు అందించినట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశం తో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ, ఎంబ్రాయిడరీ వర్క్ వంటివాటిపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సెట్విన్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచితంగా



కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్న కౌమార బాలికలకు పోషకాహార కిట్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ గురుకులాల్లో చదివే పేద విద్యార్థులు వంద మందికి లాప్‌టాప్‌లు అందిస్తున్నట్లు, రాబోయే రోజుల్లో మరో 900 మందికి అందిస్తామని భరోసానిచ్చారు. అంతకుముందు సమీకృత మార్కెట్‌లో మేక, గొర్రెల కాళ్లు, తలకాయలు శుభ్రపరిచే కాంప్లెక్స్‌ను, రాష్ట్ర విత్తన ధృవీకరణ నూతన భవనాన్ని, గోదాంను ప్రారంభించారు. మిట్టపల్లిలోని కులసంఘ భవనాలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచిన మిట్టపల్లి గ్రామం వచ్చే ఎన్నికల్లో ఓట్లతో సత్తా చూపాలని మంత్రి కోరారు.

# ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుక



గజ్వేల్, అక్టోబర్ 05, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏటా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగాటం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ మధుసూదన్‌రెడ్డితో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. బతుకమ్మ పండుగ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ప్రతి ఏటా బట్టల పంపిణీ కార్యక్రమం చేపడుతుందన్నారు. మూడవసారి ముచ్చట గా సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రజలు పట్టం కట్టడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల బుచ్చిరెడ్డి, ఆర్డు సభ్యులు రామచంద్రారెడ్డి, సంతోష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, స్వామి, చేబర్తి సురేష్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, కరుణాకర్, స్వామి, సాగర్ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ పాలన

**అన్ని వర్గాలకు సముచిత స్థానం**

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి**

దుబ్బాక, అక్టోబర్ 05, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన సాగుతుందని దుబ్బాక మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 18వ వార్డులోని వైశ్య భవన్‌లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్పోర్ట్స్ అథారిటీ సభ్యులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ క్రీడా పరికరాలున స్థానిక కౌన్సిలర్లతో కలిసి అందించారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, వర్గ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సరైన న్యాయం చేస్తుందన్నారు. అనంతరం ఈనెల 6 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో జెడ్పిబాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గణేష్‌రెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# అతివేగంగా బైక్ నడిపి యువకుడి మృతి

**మరొకరికి బలమైన గాయాలు**

ములుగు, అక్టోబర్ 05, మనం న్యూస్ః అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడిపి యువకుడు మృతి చెందిన సంఘటన ములుగు మండలం నర్సాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. నర్సాపూర్ గ్రామానికి చెందిన చంద్రి సాయికు మార్ (22) బుధవారం రాత్రి 11 గంటలకు అదే గ్రామంలో వినాయక నిమజ్జనం ఉందని ఇంట్లో నుండి బయల్దేరాడు. బుధవారం రాత్రి 11:40 గంటలకు తన పల్సర్ బైక్‌పై తన స్నేహితుడు



పొడిపల్లి నవీన్ (22) సాయికుఆమర్ బైక్ వెనుకాల ఎక్కించుకొని డ్రైవింగ్ చేస్తూ వంటిమామిడి గ్రామానికి వస్తుండగా మా ర్గమధ్యంలో తునికి బొల్లారం గ్రామంలో కటికె నవీన్ మటన్ షాప్ గోడకు త న బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుం టూ వచ్చి ఢీ కొట్టాడు. ఘటనలో మృతుడు చంద్రి సాయికుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. పొడిపల్లినవీన్‌కు బలమైన గాయాలు కాగా లక్ష్మక్కపల్లి ఆర్‌వియం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 05, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలోనిస ఆకి చెరువు కట్టపై పటాన్చెరు గౌడ సంఘం ఆధ్వర్యంలో త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం రోజున విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే విగ్రహం ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఆవిష్కరిస్తామన్నారు. తెలంగాణ





ఏర్పడిన తర్వాత 50 ఏండ్లు నిండిన ప్రతి గీతా కార్మికుడికి రూ. 2016ల పింఛణ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వైన్‌షాపుల నిర్వహణలో 15 శాతం రిజర్వేషన్‌లు కల్పించి గౌడ వర్గాలకు వ్యాపార అవకాశం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో గౌడ కులస్తుల కోసం అతి త్వరలో 500 గజాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏఎంసి ఛైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, పట్టణ అధ్యక్షులు అఫ్జల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సోలిపేట సుజాత



దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు ఇమ్మాన్యుయేల్ కుమారుడు మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రా మలింగారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి ఉన్నపుడు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి ఆదుకునేడాడని ఆమె గుర్తు చేశారు. అదే బాటలో తాము కూడా భరోసాగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఆమె వెంట జెడ్పీటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ హైమద్, గ్రామాధ్యక్షులు సుధాకర్, నాయకులు శేఖర్, సాయి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుర్తివాడ నుండి ముగ్గురు కానిస్టేబుళ్లుగా ఎంపిక



పాపన్నపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ః తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడించిన ఫలితాల్లో కుర్తివాడకు చెందిన ముగ్గురు అభ్యర్థులు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన అంబీరి విక్రం, పుట్టి ప్రశాంత్, డుబ్బమోల్ల సాకేత్‌లు ఏఆర్ విభాగంలో ఎంపిక కాగా సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్, ఎంపిటిసి రమేష్ గౌడ్, గ్రామస్తులు వారిని అభినందించారు. కాగా ఈ ముగ్గురు వ్యవసాయ కుంటుంబం నుండి వచ్చిన వారే.

## ఉజ్వాల గ్యాస్ కనెక్షన్‌పై సబ్సిడీ ప్రకటించడం హర్షనీయం

### బీజేపి రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట, అక్టోబర్ 05, మనం న్యూస్ః ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌పై కేంద్రం సబ్సిడీ ప్రకటించడం ఎంతో హర్షనీయమని బీజేపి రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో చాయ్ పే చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు గ్యాస్ కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మోడీ గ్యాస్ సిలిండర్‌పై రూ.200లు సబ్సిడీ సంబందించిన ప్రధాని మోదీ అదనంగా ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ ఉన్న వారికి అదనంగా రూ. 100లతో మొత్తం రూ. 300 సబ్సిడీ అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో దాదాపు పదివేల మంది లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా నాయకులు శ్రీనివాస్, పిట్టల రమేష్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు పవన్, ప్రభాకర్, సోము, పిఎంఆర్ యువసేన సభ్యులు బస్వరాజ్, అనిల్, నందు, భువన్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన అండర్ 14, అండర్ 19 ఉమ్మడి జిల్లా క్రీడలు

దౌల్తాబాద్, అక్టోబర్ 05, మనం న్యూస్ః విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ ముందుండాలని సర్పంచ్ కేత కనకరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ఎంజేపి బాలుర పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అండర్ 14, అండర్ 19 ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ శోభారాణితో కలిసి విద్యార్థులకు సర్పంచ్ కేత కనకరాజు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 400 మంది విద్యార్థులు, ఏడు కళాశాలల నుండి 170 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కబనరిచారన్నారు. అండర్ 14, అండర్ 19 విభాగాల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్



సంగారెడ్డి, అక్టోబర్ 05, మనం న్యూస్ః బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డిలోని 4వ వార్డు శివాజీ నగర్‌లో మున్సిపల్ ఛైర్మన్ బొంగుల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ



చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తుందన్నారు. బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, సిడిసి వైస్ ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, నర్సింలు, వెంకటేశ్వర్లు, పరశురాం నాయక్, అజీమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.